# ఆషాఢ

అవసరాల రామకృష్ణారావు



ఆఫీసరుగురించి ముందు కొమ్మదిగానైనా చెప్పడానికి వీలేని విమర్శలు వెనక వీలయినంత గట్టిగా స్నేహితులతో చెప్పి చెప్పి ప్రాణం విసుగెత్తి, ఆకలి ఎలుగెత్తి తొమ్మిదిన్నరకి ఇంటికి చేరుకున్నాడు వెంకటేశం. టీచరు క్లాసురూంలోకిరాగానే ఒక్కసారి అల్లరంతా ఆగిపోయినట్టు వెంకటేశం గుమ్మంలో కాలుపెట్టగానే అంతకుముందునుంచే ఆకాశం ఎత్తుగా అంటుకున్న కోపజ్వాల ఆరింది. 'వంకాయముక్కలే తిందామా, వంకాయలే తినేద్దామా, వంకాయ తోటే చప్పరిద్దామా' అన్నంత ఆకలితో ప్రవేశించిన వెంకటేశం వేడికాఫీలాంటి ఆశ 'భోజనమే మానేద్దామా, నీళ్ళుపోసుకోడం రేపటికి వాయిదా వేద్దామా, ఆఫీసుకి శెలవు చీటీ పంపేద్దామా' అన్నంత చప్పగా చల్లారిపోయింది. దానికి కారణం వంటింట్లో పొయ్యరాజేసిన లక్షణాలయినా లేకపోడమే.

'మరణశిక్షకంటె పెద్దశిక్ష ఏది?' అని ఆ క్షణంలో వెంకటేశాన్ని ఎవరయినా అడుగుతే 'అనిరమ్మలాంటి అమ్మ, కొరివిదెయ్యంలాంటి కొమ్మ-ఈ మధ్య జీవించమనడమే!' అని టక్కున చెప్పిఉండేవాడు.

'అ-మ్మా! ఆకలే!' అన్నాడు వెంకటేశంతల్లితో బాలుడై.

'పూర్వకాలందాన్నీ, బుద్ధిలేనిదాన్నీ నావంటలేం నచ్చుతాయినీకు కొడకా? నిన్ను చిన్నప్పట్నుంచి కని పెంచి యింతవాణ్ని చేసి నీ ముచ్చట్లూ నీ మురిపెయాలీర్చే బయపొక్కుబొమ్మ ఉందిగా! వెళ్ళి దాన్ని అడుగూ-ఏమిటో నాకళ్ళే. ఆషాఢనాడు విడలుగాని గడాం నాడు విడెలా?' అంది సుబ్బమ్మ కొడుకుతో కాళిరై.

'ఇవాళ యింట్లో వంటలులేవా ఏమిటి?' అన్నాడు వెంకటేశం భార్యతో చిరుకోపంతో.

'ఏమో నాకేం తెలుసూ, ఇంట్లో నా పెత్తనమేముంది? నిన్నా మొన్నా వచ్చిందాన్ని నాకేం తెలుసూ? బ్రహ్మచర్యదోషం సంక్రమించకుండానూ, వంటమనిషికి జీతం ఖర్చుకాకుండానూ గతి లేక, మళ్ళీ చెప్పాలంటే మరి లేక-నన్ను కట్టుకున్నారు గాని నేను మీ కట్టుబాట్లుగాని, అలవాట్లుగాని ఏ మెరుగుదునూ? అన్నీ తెలిసిన అపురూపం అమ్మ ఉందిగా! వెళ్ళి అడగండి. భార్య వినమూరు తల్లియే తెల్లమూరు అంటారు ఇదే కాబోలు" అంది అమ్మడు భర్తతో బహు శోకంతో.

చిరపుంజిలాంటి ప్రదేశంలో నివసిస్తున్న వెంకటేశం వర్షం కురిస్తే ఆశ్చర్యపడవలసినఅవసరం లేదు. కాని ఈ సరికొత్త పెను తుఫాను మరి తెలిపే భారమితి ఎక్కడా అని అతని ఆకలిగొన్న మనస్సు ఆరాతీసింది! ఆ భారమితి పక్కింటి పనిలేని సుమంగళి.

ఏడున్నర అవుతుందిట, అగ్గిపెటి తెప్పిద్దామని అమ్మడు ఆయనగారి సొరుగు తీసిందిట. అందులోని ఆరు కొత్త రవికలగుడ్డలు చూడగానే ఆమె మనస్సే అగ్గిపెట్టె అయిపోయింది. అగ్గిపుల్లలన్నీ ఆలోచనలు బయలుదేరేయి. "నరుని నమ్మేకన్న నాగుని నమ్మడం మంచిదన్నారు. ఆర్నెల్లనుంచి చెబుతున్నా జాకెట్లు చిరిగిపోయాయి. రెండంటే రెండు గుడ్డలు తెప్పించి పెట్టండీ అని. దానికేమో డబ్బు లేదుటా, 'ఊరు పొమ్మంటూంది. కాడు రమ్మంటూంది' అనే వయసున్న అమ్మకి తేవడానికి కావలసిన డబ్బు. సిగ్గు లేకపోతే సరి-ఎవరికి? ఎవరికి ఏమిటి? నాకే!" అనుకుంటూంటే కళ్ళమ్మట నీళ్ళొచ్చాయి. ఆచింత పత్రాక్షికి. అంతే ఆవిడ అవతలి గదిలో పక్క దిగలేదు. 'ఏడవడానికైనా శక్తి ఉండొద్దా?' అని నిన్నటి మినపరొట్టె ఉంటేనూ

# భూతి రసాను భూతి

అది ఊరికే పోకుండా ఖాళీచేసి ఇన్ని మంచినీళ్లు తాగి కటిక ఉపవాసం చేసిందట ఆ కోతరగని సుకుమారి.

మరో, అరగంటకి రాచ్చిప్పలు అమ్మకానికి వచ్చాయిట ఆ వీధికి. సుబ్బమ్మ చెవిని పడకుండా ఆ వీధి లోకి అంతరించడం అసాధ్యం కదా. భుజం మీద రవికె చిరుగు కనపడకుండా కొంగు కప్పుకుని ఆ రాచ్చిప్ప లచ్చిని కేకేసింది ఆవిడ మడి మెంతికాయకి ఏళ్లి జాగా లేదనే సదుద్దేశంతో. 'ఆ మాత్రం స్వతంత్రం లేదా?' అనుకుని డబ్బుకోసం కొడుకు పొరుగు తీసిందట. అందులోని రవికల గుడ్డలు చూడగానే ఆమె నోరే రాచ్చిప్ప అయిపోయింది. అందులోని మెంతికాయ రకరకాల ఊటలూరింది. 'చిచ్చీ-కొత్తకోడల్ని నమ్మేకంటె పాతగోడల్ని నమ్మడం మంచిది. ఇంతకీ మనవాడు తినవాడు కాకపోయిం తర్వాత పరాయిది సజావుది ఏలా అవుతుంది? శీతాకాలం - చిరుగురవికలతో - అతుకు బొంతలతో అఘోరిస్తున్నాను. అన్నీ దాని ఒళ్లోనే పొయ్యకపోతే 'అమ్మ ఇదిగో' అని ఒక్కటి-ఒక్కటంటే ఒక్కటే సుమా - ఇస్తే తప్పా?' అని పించి ఆవిడ మనసు బాధించి - ఆకలి వేధించి - తరవీసె గోధుమపిండీ, పావు సేరు-పంచదారా, అర్ధపావు నెయ్యీ ఇంట్లో లేవనిపించింది. పెంటి వసారాలో పమ్మంమీద చెయ్యి, చెయ్యిమీద బుర్రా పెట్టుకుని ప్రాయోపవేశం చేసింది ఆ అమాయకురాలు.

ఆవిధంగా అలిగి పడుకొన్నవారి ఆంత్ర పరస్పరులు 'తిన్నది అరక్క' ఒకర్నొకరు ఆడిపోసుకున్నారని గిట్టనివాళ్లు చెబుతారు.

'అయితే అత్తగారూ నాకు తెలియక అడుగుతాను, పోనీ నాకు ఏమీ వద్దులెండి... ఇదుగో ఇలా మా అబ్బాయి తెచ్చాడు అని వాడు చూపిస్తే తప్పేటండీ?' అని అగ్గిపుల్ల వెలిగించింది పక్కగదిలోని సన్నాయి నొక్కుల చిన్నారిటక్కరి.

'అనమ్మ...అను... ఇంకా బతికే ఉన్నాను.' కదూ నువ్వూ నీ మొగుడూ పుక్కను కొట్టినట్లు కొట్టండి...ఏముందే! జరుగుతూం టేసరి...అడ్డుబడి అడిగేవాడు లేక...చెప్పుచ్చుకుని చెప్పేవాడు లేక...చిదగొట్టి జాడిపోసే వాడు లేక...అవునే కోడలు పిల్లా... రవికల గుడ్డ లే మాదిక్కించుకున్నావ్... 'మొగుడ్ని కొట్టి మొగసాల ఎక్కిందని...అంటూ అరకాయ కిరసనాయిలు పోసింది ఇవతలి గదిలోని కారాల మిరియాల గయ్యాళి గంప.

ఈ మంటలు చూసి ఇరుగు పొరుగు అగ్ని 'వ్యాపక' వేశం తచ్చిపడింది. అత్తా కోడలూ ఎక్కడ కలిసిపోతారో అనే సద్భావంతో, పితైవంత తొందరగా అన్ని రకాల కర్ర (విరుపు మాట)లూ అందిచ్చారు. తిరిగి వెంకటేశం ప్రవేశించినప్పుడు మాత్రమే తాత్కాలికంగా ఆ కొంప ఆరింది. పంగతి విన్న కథానాయకుడి మనస్సు విరగబడి నవ్వింది.

"ఏం మనుషులురా మీరు! గంటసేపు ఇంట్లో లేకపోతే కొట్టుకు చచ్చారా! ఇంతకీ ఆ రవికలగుడ్డలు మా ఆఫీసరు పెళ్లానివి. పొద్దుటే అలా వస్తూంటే వాళ్ల గుమాస్తా కనబడి 'బాబూ, మరోలా అనుకోక - మీ యింటిపక్క మా ఆఫీసరు గారింట్లో బట్టలుకుట్టే టైలరు సూర్యారావు ఉన్నాడు అతనికి ఇచ్చెద్దురూ. ముసలాడిని మళ్ళీ అంతదూరం రాలేనూ' అని ఇచ్చాడు. పైన పడితే స్తే పోతాయని డ్రాయర్లో పెట్టి తాళం వేశాను. ఓచ్చి ఇవ్వొచ్చుగదా అని అలా వెళ్లేను. ఇంతలో ఇలు అంటేం చేశారా? నిజంగా బతికుండగా మ్యూజియంలో పెట్టవలసిన మనుషులు మీరు!"

వెంకటేశం మళ్ళీ నవ్వేడు. ఈసారి సరిగా నవ్వలేకపోయాడు. ప్రసాదం లేని భక్తి, భుక్తిలేని ముక్తి ఇలాంటి వాటిమీద నమ్మకంలేని సామాన్య మానవు డతను. దేహదారుఢ్యం తరవాతే ఆత్మసౌందర్యం అనే లెక్కల్లో మనిషతను. అరగంటకాలమూ, అయ్యరికి పన్నెండణాల డబ్బులూ ఖర్చు పెడితేగాని అతని ఆలోచనలు మళ్ళీ అందుకోలేదు. ఆఫీసుకి సెలవుచీటి పంపి అరువు ఓడీ ఒకటి వెలిగిస్తేగాని అతని మనసు కుదుటపడలేదు.

ఈ యిద్దర్లో ఎవరి నొదిలించుకునే సాధకామూ లేదు అతనికి. ఇంత చిన్న విషయానికి అంతలా దెబ్బలాడుకున్న వీళ్లతో బతికి భరించి బట్టకట్టే సాధకామూ కనిపించడంలేదు. ఓ వేమన రాసినట్లు 'తప్పించుకు తిరుగుదామంటే - దాం దుంపతెగ ముదేవా పెటరయే! ఎన్నెవాలంగురూపాయిల జీతంతో ఎన్నాళ్లు యిక్కడా అక్కడా తినడం? తనుకాబట్టి కాని, యింకొకడైతే ఈపాటికి జంధ్యాలు తెంపుకుని పారిపోడూ! అన్నట్లు ఆ అవకాశమూ తనకి లేదు. మెళ్ళో జంధ్యాలు లేవు! 'భిక్షు' తరువాత అవి ఏ పక్క మెళ్ళోనో వేసేసినట్లు జ్ఞాపకం! దీనికేదో చెయ్యాలి, ఇలా ఊరుకుంటే లాభంలేదు. ఆ రోజునుంచీ శ్రద్ధగా పాఠం చెప్పడం ప్రారంభించాడు.

'ఇలా చూడు అమ్మడూ, నే చెప్పింది జాగ్రత్తగా విను. నువ్వు అమ్మగురించి చెప్పేవన్నీ రైటే. నిజంగా నువ్వు చెప్పి



# ★ ఆషాఢభూతి రసానుభూతి ★

నట్టు ఆవిడతో నెగ్గుకురావడం కష్టమే...పనికి మాలిన పట్టుదలలూ, అర్థంలేని ఆచారాలూ మన కుటుంబాలలో యింకా మంచి ప్రాతిపదికంలో ఉన్నాయి. చూసీ చూడనట్టు ఊరుకోడమే గాని మనం ఏమీ చెయ్యలేం. ఇంకా ఈ రోజుల్లో కూడా ఒకే నూతిలోంచి బ్రాహ్మణుడు తోడితే బ్రాహ్మణనీళ్ళనీ, కాపుడు తోడితే కాపు నీళ్ళనీ అనే వాళ్ళను మనం ఏంచెయ్యగలం? ఆవిడ నీకంటె ముప్ఫైఏళ్ళు పెద్దది. అంటే ఆవిడలో పాతుకుపోయిన, ఆవిడ నమ్మిన భావాలకు నీకంటె ముప్ఫైఏళ్ళు ఎక్కువ వయస్సు ఉందన్నమాట. నాకు నచ్చిన విషయాలు కొన్ని నీకు నచ్చవు. అయినా భరిస్తున్నావా లేదా? స్త్రీలకు మొగుడే దేవుడు అయినపుడు మొగుణ్ణి కన్న తల్లి దేవుడి తల్లితో సమానం కదా! ఆ తల్లి భావాలు భరించవలసిన, గౌరవించవలసిన అవసరం నీకు లేదా? పోనీ ఆవిడమాట ఒదిలెయ్యి. నా సుఖం నీకక్కర్లేదా? నన్ను కన్నతల్లి సుఖంగా లేకపోతే నేను సుఖంగా ఉండగలనా? అలా అయినా నువ్వు ఆవిడ లోపాల్ని మన్నించి ఆవిడ మంచిని గుర్తించవద్దా? ఇంట్లో ఉన్నవారు ఇద్దరు. మీరిద్దరూ ఒకరికొకరు సాయంగా ఉంటే మీకెంత సుఖం! నాకెంత సుఖం!'

అమ్మడు ఈ మాటలకు కొన్నాళ్ళు కోపంగా చూసేది. కొన్నాళ్ళు మాటాడేది కాదు. తరవాత నవ్వేసేది. వెంకటేశానికి విసుగెత్తటం వచ్చింది. అతడు ఈ నీతి పాఠాలు అమ్మదగ్గరకూడా మానలేదు.

'చూడమ్మా, పెద్దదానివి, అన్నీ తెలిసున్న దానివి నీకు నేనుచెప్పవలసిన దాన్ని కాను. అయినా ఉండబట్టలేక చెబుతున్నందుకు క్షమించు. ఇంతకీ నేను చెప్పేది నా పెళ్ళాన్ని గురించి. దానికి కొత్త కాపురం కనుక, కొత్త మాటకారితనం ఉన్నమాట నిజమే. కాని అది చిన్నది. దానికింకా పాతిక నిండలేదు. దాన్ని ఆ కాలంతో పోల్చి నువ్వు అసంతృప్తిపడటం న్యాయం కాదు. మీ కాలంలో మొగాడున్నా తలుపు చాటునుంచి మాటాడేవాడు. ఈ కాలంలో ఆడది గుమ్మక్కనిస్తే మగాడే కొంచెం జంకుతున్నమాట మాత్రం నిజం. రోజులు మారాయని నీకు తెలియకపోతే నువ్వు మారడం మంచిది. మారకపోతే మారినవాళ్ళని సాధించడం మాత్రం మంచిదికాదు. అప్పటికీ ఇప్పటికీ వంటలో, అలంకరణలో గృహనిర్వహణలో అన్ని పద్ధతులూ మారేయి. ఇది పాతది అని మా పూర్వకాలంవాళ్ళ అభిప్రాయం. కాదు మంచిదే అని నా అభిప్రాయం. కాకపోవచ్చు. ఒకళ్ళ అభిప్రాయాన్నొకరు గౌరవిస్తూ మంచి అనిపిస్తే అనుకరిద్దాం. అంతేగాని మూఢవిశ్వాసాలూ మూర్ఖపు పట్టుదలలూ ఒకరిపై రుద్దడం ఎందుకు? మునుపు జాకెట్టుచెయ్యి భుజం వరకు ఉండేది. ఇప్పుడు సినిమాలో లక్ష్మీదేవి కూడా మోచెయ్యివరకు జాకెట్టు తొడుగుతోంది. దానికేమిటి? సరిగా బోధించి తప్పయితే ఒప్పించి, నీకోడల్ని నీవైపు తిప్పుకోవాలి—ఏమైనా లోపాలుంటే నా మొహంచూసి మన్నించాలి అంతేగాని మీరిద్దరూ 'కంయ్' అంటే 'కంయ్' అంటే ఇద్దరికీ కావాల్సిన మధ్యనున్న మొగాడు ఏమైపోవాలి? చచ్చినట్లు రోజల్లా ఆఫీసులో చాకిరీచేసి విశ్రాంతికోసం ఇంటికొచ్చే మొగాడికి ఇదేనా మీ ఆడాళ్ళిచ్చే శాంతి? అమ్మా...ఒకటే నే చెప్పేది...మీరిద్దరూ ఏకమాట అనుకుని...కలిసికట్టుగా ఉండే రోజుకోసం చూస్తున్నాను. అలాంటిరోజు వస్తుందా?'

సుబ్బమ్మ వినకుండా లేచిపోయినా తర్వాత శ్రద్ధగా వినడం అతనికి కొంత ధైర్యాన్ని యిచ్చింది.

తను చేసిన ప్రయత్నం కొంచెం కొంచెం ఫలించడం వెంకటేశానికి సంతోషం కలుగచేసింది. మరి ఇద్దరూ ఏం మాడబలుక్కున్నారో తనతో ఒకటి రెండు మాటలకన్న మాట్లా[illegible] అంతకన్న తనకి కావలసింది ఏ[illegible]

'అర్ధరూపాయి పెట్టి చామంతిపువ్వులు కొన్నావా? ఎవరేనా నవ్వుతారు!' అని తను అనబోతూవుంటే అమ్మ అడ్డువచ్చి,


'బాగుందిరా...చిన్నపిల్లా... యిప్పుడు కాకపోతే ఇంకెప్పుడు సరదా పుంటుంది!' అనడంకంటె తనకి కావలసింది ఏముంది!

'ఇంత చలిలో నువ్వు నూతిదగ్గర స్నానమా?' అని అమ్మతో దెబ్బలాడుతూంటే 'మీరు ఊరుకోండి. ఆవిడవ్రతో ఆవిడకి ఆనందం. మీకేం అడ్డొచ్చారు గనుక?' అని అమ్మడు అనడంకంటె తను కోరేది ఏముంది! నిజానికి ఇంతకంటె తాను ఆశించే రసానుభూతి ఏముంది? కన్నతల్లి, కట్టుకొన్న తల్లీ ఇద్దరి సామరస్యంకంటె మధ్యనున్న మొగాడికి ఆనందానుభూతి ఏముంటుంది?

'చూడండీ, ఈ కలశం తెచ్చి నా కిచ్చింది' అంది ముత్తైదువా కాకినవ అమ్మడు.

'ఎందుకూ!' అని అడిగాడు వెంకటేశం.

'ఎందుకూ ఏమిట్రా వెర్రివెంకీ! 'ఇంటికి ఇల్లాలు, ఇంటియాలి వనవాసాలు' లాంటివి. మొగాడిని ఇంటికి రమ్మని కావాల్లో, రమ్మని అక్కర్లేదో తెలుసు, కం కాదు మొగుడికి మొత్తం ఆలోచించి అంటా



## ప్రతీక్ష

ఎమ్. డి. సెల్వన్

ముందే పద్దు లేకాం. తీసుకొచ్చిన దాని చేతుల్లో పొయ్యి-మాటాడకు.'

ప్రశాంతంతో వెంకటేశానికి ఏమయినా అర్ధణా మిగుల్చుకోకుండా, ఎనభై నాలుగూ ఒకటోతారీకు సాయంకాలమే అర్ధాంగికి అప్పచెప్పేవాడు. ఏటువంటి బాధా, బాధ్యతా లేకుండా తను పోయినా గడపొచ్చు. పెద్దలు కట్టిపోలేసిన యిల్లుంది. అద్దెబాధ లేదు. తాము ముగ్గురు మనుషులు. తొంభై రూపాయలు చాలవా ఏం!

రెండో తారీకు పొద్దున్న పదిగంటలకి కాఫీ హోటలుకి వెళ్ళినప్పుడు అయ్యరు జ్ఞాపకంచేశాడు. రెండు నెలల కాతా సుమారు పదహారు రూపాయలు ఇవ్వాలని. దాన్తో అతనికి తక్కిన అన్ని బాకీలూ జ్ఞాపకం వచ్చాయి, వినుక రాబడిలేక వినుకబడిన మధ్యతరగతి సంసారికి కాతా లేనిదెవరుంది? దైకి జాతా? టీకొట్లో జాలుకున్న

# ★ ఆషాఢభూతి రసానుభూతి ★

ఇవ్వాలి. బియ్యంకొట్లో ఏభై చిల్లర... బట్టలకొట్లో ముప్ఫై దాకా ఇవ్వాలి. ఈ అప్పులు తీర్చడానికి తన ఒక నెల జీతమే చాలదే! అన్నట్టు మందులషాపులో యిరవై నాలుగు ఇవ్వాలి. కానియ్యి. అన్నీ ఒకసారి ఎవరూ తీర్చలేరు. సగం సగం తీరుస్తేసరి... అన్నీ ఎలాఉన్నా ఇంట్లో ఈనాటికి తన తెలివితేటలవల్ల, తన నీతిపాఠాలవల్ల కట్టు అంటూ ఒకటి ఏర్పడింది. ఇక ఏ అప్పుబాధా తనని బాధించలేదు... తన అమ్మా తన భార్యా ఒకటే. అంతకన్న మధురానుభూతి ఏముంది? నైట్ క్వీన్‌లాంటి ... ఐస్ క్రీమ్ లాంటి ... ఆలోచనతో వెంకటేశం తొమ్మిదిన్నరకి కర కరలాడే కడుపుతో యిల్లుచేరుకున్నాడు.

ఇవతలిగదిలో మంచంమీద అమ్మడూ, అవతల వసారాలో గుమ్మం తలగడగా చేసుకుని సుబ్బమ్మ పడుకొని కబుర్లు చెప్పుకుంటున్నారు.

'అన్నం పెట్టు ఆఫీసు వేళయిపోతోంది' అన్నాడు వెంకటేశం.

'కూర్చోండి. మీతో మాటాడాలి' అంది అమ్మడు.

'అలా చూస్తావేంరా 'అవునుడరి'లాగ? కూర్చో... చెబుతూంటే వినపడ్డం లేదా ఏమిటి?' అంది అమ్మ.

'అవతల ఆఫీసుకు వేళయిపోతోందంటే.

'...అంతకంటె ముఖ్యమైన కబురంటే ...ముసిలావిడ ఆవిడమాట మీకు లెక్క లేదా ఏమిటి?...'

ఆకలిగొన్న వెంకటేశం కుర్చీలో కూలబడ్డాడు.

మరేం లేదండీ, మీ జీతం లెక్కమాట. ఇంతా చేసి ఎంత గనక? నాలుగుమాట్లు లెక్కపెట్టినా ఎనభైనాలుగే. పొద్దుటే మేమిద్దరం బజారుకెళ్ళేము, అని ఆరంభించింది అమ్మడు.

'కాలంతోపాటు మనుషులూ మారాలని నువ్వు అన్నావుగదా....నాయనా నిన్ను నొప్పించడమెందుకని ఎప్పుడూ గుమ్మమైనా కదలనిదాన్ని నేనూ సరాసరి బజారుకి వెళ్ళిపోయాన్రా అని అందుకుంది అమ్మ.

'చెప్పేదేమిటంటే ఇంట్లో మామూలుగా పనిచేసేటప్పుడు లేదని నేను రెండు పెడన చీరలు పుచ్చుకున్నాను. అత్తగారు రెండు కట్టుడు పంచెలూ రెండు పొత్తు చీరలూ పుచ్చుకున్నారు. రవికల గుడ్డలతోపాటు ఏభైనాలుగు రూపాయలు అయ్యాయి. ఏం అలా చూస్తారేం, చవకే గదూ?'

'ఆఁ ఆఁ చాలా చవక..తక్కిన ముప్ఫై?'

'అదేం నీలా బీడీలకీ, కిళ్ళీలకీ తగలెట్టలేదురా బాబూ. మళ్ళీ మళ్ళీ అనవని మంచి దుప్పట్లు కనబడితేనూ, అ... రూపాయ లిచ్చి చెరొకటీ పుచ్చుకున్నా...

'మిగిలిన పాతిక?'

'వినండి మరి...అంత తొందరెం... అదే ముఖ్యమైంది...

ఏమంటారో అత్తయ్యా!'

'చెప్పవే అంత భయమెందుకూ? ... మేం అసందర్భపు ఖర్చు పెడితే... చెప్పమ్మా... నేనున్నాగా...'

'అబ్బ... నేను చెప్పలేను బాబూ...

'వెర్రిపిల్ల! ఏమో అనుకున్నాను ... బతుకుతుందో...ఏమీ లేదురా దానివం... ఈమధ్య అతి నీరసంగా ఉంటోంది... మటుకు నేను ముసలిదాన్ని అయి... యానా, ఏం వండగలను చెప్పు? నా అ... రానికి అరవై ఏళ్ళ వయస్సున్నా న... చెప్పగానే...నిన్ను నొప్పించడమె... కని అన్నీ మానేశాను నాయనా! మ... లేదు – ఇవాళనుంచి హోటల్ను... భోజనం ఏర్పాటుచేశాం...ఇరవై అయి... ఎడ్వాన్సు ఇచ్చి వచ్చాం...ఇక మా... పని ఉంటుంది? నువ్వు చెప్పినట్టు కా... కట్టుగా కబుర్లు చెప్పుకుంటూ ఉంటా... సరేనా?'

వెంకటేశం జంధ్యంకోసం పక్క... శాస్త్రులుగారింటికి పరుగెత్తేడు. అది ... పోతే భవబంధాలు తెంపుకుని ఏ సన్యా... సుల్లోనో కలిసిపోడం ఎలాగ? ★

---

## ఆంధ్ర సచిత్ర వారపత్రిక
## బాలల సంఘం

GROUP
**A** లేక **B**

[సభ్యత్వపు దరఖాస్తు]

సభ్యుని (సభ్యురాలి) పూర్తిపేరు (విడివిడి అక్షరాలలో) ....

పుట్టినతేదీ, నెల, సంవత్సరం : జులై 1 నాటికి వయస్సు ....
తండ్రి, లేక, సంరక్షకుని పూర్తి పేరు ; ....
ఊరిపేరు, జిల్లా, తాలూకా, పోస్టు [వీధి: నెంబరు] ....
* చదువుతున్న తరగతి, లేక, ఫారము ; ....
పాఠశాల పేరు : ....
ప్రధానోపాధ్యాయునిపేరు (తెలిస్తే) ;
అర్యా :

ఆంధ్ర సచిత్ర వారపత్రిక బాలల సంఘములో నన్ను సభ్యునిగా/సభ్యురాలుగా చేర్చుకొన ప్రార్థన. పైన వ్రాసిన విషయాలన్నీ యదార్థములు.

ఇట్లు

[తేదీ : -1958]

(సంతకము)

* సరా : ఏ పాఠశాలలోనూగాక ఇంటివద్దనే ట్యూషన్ చెప్పించుకొనే బాలబాలికలు కూడా సభ్యులుగా చేరవచ్చు. 'చదువుతున్న తరగతి' అనే విషయానికి ఎదురుగా 'ప్రైవేట్ స్టడీ' అని వ్రాయాలి.

---

సంచిక: **3-12-58**] ఈ దరఖాస్తు **6-12-58** నాటికి మాకు చేరాలి]